

మార్చి 28, 2026

# 13వ నివేదిక
# ఒక్క కాలు ఉన్న వ్యక్తి

**శామ్- పాపువా న్యూ గినియా**

శామ్ మాదకద్రవ్యాలు, దోపిడీ, వ్యభిచారం మరియు దొంగతనం సర్వసాధారణంగా ఉండు ప్రాంతంలో నివసించాడు. కాబట్టి, చిన్న వయస్సులోనే, అతను మద్యం సేవించడం, మాదకద్రవ్యాలను ఉపయోగించడం మరియు ఎక్కువ సమయం వీధుల్లో గడపడం ప్రారంభించాడు.

15 సంవత్సరాల వయస్సులో, అతను ఒక ముఠాలో చేరాడు. అతను దొంగిలించడం, దోపిడీలు చేయడం మరియు దొంగిలించిన వాటిని అమ్మడం ప్రారంభించాడు. అతను చేసిన చెడు పనులన్నీ అతని కుటుంబానికి మరియు అతనికీ చాలా సమస్యలను తెచ్చిపెట్టాయి. అతని భార్య మరియు కుటుంబం అతన్ని చర్చికి రప్పించడానికి ప్రయత్నించారు, కానీ అందుకు అతను ఆసక్తి చూపలేదు.

మే 19, 1995న, అతని నేర కార్యకలాపాలను అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు అతని కుడి కాలుపై కాల్చారు. ఫలితంగా శామ్ తన కుడి కాలును కోల్పోయాడు. ఒకవేళ అతను చనిపోయి ఉంటే, తన సృష్టికర్తను కలుసుకునే అవకాశం ఉండేది కాదని గ్రహించాడు. కాబట్టి, అతను మారాలని నిర్ణయించుకున్నాడు.

అయితే, ఆ తర్వాత కొంతకాలం తర్వాత, అతను ఒక ఇంట్లో యువకులతో మద్యం సేవిస్తూ మరియు మాదకద్రవ్యాలు తాగుతూ ఒక వారం గడిపాడు. తెల్లవారుజామున 3 గంటలకు, అతను పూర్తిగా తాగి, ఇయర్‌ప్లగ్‌లతో పాప్ సంగీతాన్ని వింటున్నాడు.

పాటల మధ్యలో, క్యారీ అండర్వుడ్ అనే గాయకుడి పాట "జీసస్ టేక్ ది వీల్" వినిపించింది. ఆ పాటలోని మాటలు శామ్ హృదయమును తాకాయి మరియు అతని కళ్ళలో నీళ్ళు ప్రవహిస్తూ ఉండగా, అతను ఆ గుంపు నుండి బయటకు వచ్చాడు. ఆ కోరస్ అతని చెవుల్లో మోగుతూనే ఉంది మరియు అతడు దేవునిని అంగీకరించడానికి దారితీసింది. అయితే, అతను తాను దేవునిని అంగీకరించిన సంగతి ఎవరికీ చెప్పలేదు.

తర్వాతి శుక్రవారం, ఒక స్వరం అతనితో, "రేపు చర్చికి వెళ్ళు" అని చెబుతూనే ఉంది. అతను సబ్బాతు ఉదయం లేచాడు అతని భార్య కు కూడా తాను ఎక్కడికి వెళ్తున్నాడో తెలియకుండా, సాధారణమైన దుస్తులలో వెళ్ళాడు. అతను చర్చికి

చేరుకునే ముందు, అతను సబ్బాతు దుస్తులను ధరించాడు. ఆ సబ్బాతు నవంబర్ 25, 2013.

శామ్ యేసును అంగీకరించాడని, తన మార్గాలను మార్చుకున్నాడని, చర్చికి వెళ్తున్నాడని అతని భార్య తెలుసుకున్నప్పుడు, ఆమె చాలా సంతోషించింది. శామ్ ఏప్రిల్ 19, 2014న బాప్తిస్మం తీసుకుని, పోపోండెట్టాలోని సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో సభ్యుడిగా చేరాడు.

శామ్ ఒక మిషనరీ అయ్యాడు మరియు 2024లో, ఏడు చర్చి ప్లాంట్లు ఉన్న పోపోండెట్టాలోని కొత్తగా స్థిరపర్చబడిన చర్చిని చూసుకుంటున్నాడు. 2025లో, తూర్పు హైలాండ్స్లోని ఒమౌరా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీలో తదుపరి పరిచర్య కోసం తనను తాను సిద్ధం చేసుకోవడానికి శిక్షణ ప్రారంభించాడు.

శామ్ తాను "జీవించి ఉండటానికి మరియు స్వేచ్ఛగా జీవించడానికి దేవునికి చాలా కృతజ్ఞుడని" చెబుతున్నాడు. అతని మాజీ స్నేహితులు చాలా మంది చనిపోయారు, మరికొందరు దీర్ఘకాల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. శుభవార్త ఏమిటంటే, శామ్ సాక్ష్యము కారణంగా, అతని మాజీ స్నేహితులు కూడా యేసును అంగీకరించారు, తమ మార్గాలను మార్చుకున్నారు మరియు సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరారు.

శామ్ ఇప్పుడు చాలా గౌరవనీయమైన క్రైస్తవుడు, మరియు యేసును అంగీకరించని ముఠా సభ్యులు కూడా ఆయనను గౌరవిస్తారు - అతని మాట వారికి చాలా విలువైనదిగా ఉంటుంది. కాబట్టి, పోపోండెట్టాలో జరిగే క్రీస్తు సమావేశాలకు శామ్‌ను PNG భద్రతా అధిపతిగా నియమించడం సరియైన నిర్ణయమే.

మీటింగ్ జరుగుచున్న ఒక రాత్రి జనసమూహం వెనుక అప్పుడప్పుడు కొన్ని తుపాకీ కాల్పుల శబ్దం తప్ప, ఎటువంటి ఇబ్బంది కలుగ లేదు. క్రీస్తును తమ రక్షకుడిగా అంగీకరించమని పాస్టర్ విజ్ఞప్తి చేసిన సమయంలో, ఒక ముఠా సభ్యుడు తన సహచరులతో, "మీరు ఏమి చేయబోతున్నారో నాకు తెలియదు, కానీ నేను మాత్రము క్రీస్తును అంగీకరించడానికి ముందుకు వెళ్తున్నాను" అని చెప్పడం వినిపించింది. అతని సహచరులు, కూడా "మేము మీతో వస్తున్నాము" అని బదులిచ్చారు.

కార్యక్రమం యొక్క చివరి రాత్రి, పోపోండెట్టాలో మాట్లాడుతున్న ఆస్ట్రేలియన్ యూనియన్ కాన్ఫరెన్స్ యొక్క ఆదివాసి మరియు టోర్రెస్ స్ట్రెయిట్ ఐలాండర్ మినిస్ట్రీస్ యొక్క మాజీ మారుమూల ప్రాంత సీనియర్ పాస్టర్ పాస్టర్ డాన్ ఫెల్బర్గ్ ను , రోనీ అనే వ్యక్తిని కలిశారు.

పాస్టర్ డాన్‌తో మీటింగుల సమావేశాల సమయంలో తాను బాప్తిస్మం తీసుకున్నానని రోనీ చెప్పాడు. తనకు చాలా కఠినమైన జీవితం ఉందని అతను అతనికి చెప్పాడు, ఆపై, శామ్‌ను చూపిస్తూ, "నేను అతనితో ఉన్నాను" అని అన్నాడు. శామ్ కథను ఇప్పటికే విన్న పాస్టర్ డాన్, రోనీకి తాను అర్థం చేసుకున్నానని చెప్పాడు.

ఇప్పుడు, శామ్ మరియు రోనీ కలిసి యేసు కొరకు ఆత్మలను సంపాదించుటకై కృషి చేస్తున్నారు. వారు పరిశుద్ధాత్మ ఆశీర్వాదం కింద ఒక శక్తివంతమైన జట్టుగా పనిచేస్తున్నారు. .

"వెనుకకు తిరిగి చూసుకుంటే, నా సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కుటుంబానికి నేను చాలా కృతజ్ఞుడను" అని శామ్ అంటున్నాడు. "వారు భిన్నంగా ఉండటానికి, బైబిల్ సూత్రాల ప్రకారం జీవించడానికి ఇష్టపడ్డారు.

"అన్నింటికంటే ముఖ్యంగా, జీవించడానికి ఉత్తమ మార్గాన్ని నాకు నేర్పించినందుకు దేవునికి కృతజ్ఞతలు."

దేవుడు శామ్ తన మార్గాలను మార్చుకోవడానికి మరియు యేసును మహిమపరిచే జీవితాన్ని గడపడానికి సహాయం చేయడమే కాకుండా, ప్రజలను యేసు వైపుకు నడిపించడానికి శామ్ను శక్తివంతమైన రీతిలో ఉపయోగిస్తున్నాడు. క్రీస్తు కోసం PNG కోసం బాప్టిజం కోసం 95 మందిని సిద్ధం చేశాడు!

"ఈ కథ నాలాంటి సోదరుడిని ఆశీర్వదించి ప్రోత్సహించుగాక. మీరు ఎంత చెడ్డవారైనా, దేవుడు ఇప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు శ్రద్ధ వహిస్తాడు." అని శామ్ చెప్పుచున్నాడు.

డాన్ ఫెహ్లర్గ్ రాసిన ఈ కథ యొక్క అసలు వెర్షన్ దక్షిణ పసిఫిక్లోని సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి యొక్క అధికారిక వార్తా పత్రిక అయిన అడ్వెంటిస్ట్ రికార్డ్ నందు మార్చి 28, 2025 సంచికలో ప్రచురించబడింది.

ఈత్రైమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలు ఒమౌరాలోని ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీ పాపువా న్యూ గినియాలో సువార్తను పంచుకోవడానికి పురుషులను మరియు స్త్రీలను సన్నద్ధం చేయడంలో సహాయపడుతుంది. మీరు ధారాళంగా సమర్పించుచున్న కానుకలకై మీకు కృతజ్ఞతలు. !